నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక : 146 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 23-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

కందం

ప్రకృతే మంత్రకవాటము
ప్రకృతే మనసుకు ముదమును వసుధన నిచ్చున్
ప్రకృతి వినాశము తగదుర
ప్రకృతి మనుషులకు వరమున భగవంతుడొసగెన్

మీ
విజయ్యప్రసాద్ నలుపూసు
తెలుగు బోధకులు, కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.






# కాళేశ్వరం నివేదికపై స్టే ఇవ్వలేం

## హైకోర్టులో కేసీఆర్, హరీష్‌లకు చుక్కెదురు

- అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం
- హైకోర్టుకు వివరించిన ప్రభుత్వం
- విచారణ నాలుగు వారాలకు వాయిదా

**పీసీ ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ**



**హైదరాబాద్, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు -మిగతా 2 లో



# 25న తెలంగాణ కేబినేట్ భేటీ

- బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ
- కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక -మిగతా 2 లో



# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

- దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా
- బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి

**పాట్నా,**
అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం -మిగతా 2 లో

# మండలానికో అంబులెన్స్

- తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ
- యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ పత్రాలు
- ప్రజాభవన్ కార్యక్రమంలో డీప్యూటి సీఎం భట్టి



**హైదరాబాద్, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు- కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్ లో 320 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు -మిగతా 2 లో

# పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం



- భద్రతా సిబ్బంది కళ్లుగప్పి గోడదూకిన ఆగంతకుడు
- వెంటనే అప్రమత్తం అయి పట్టుకున్న సిబ్బంది

**న్యూఢిల్లీ, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు -మిగతా 2 లో



## వీధికుక్కల బెడదపై సుప్రీం
# కీలక ఆదేశాలు

- బహిరంగ ప్రదేశాల్లో ఆహారం నిషేధం
- నిర్దేశిత స్థలాల్లోనే ఆహార ఏర్పాట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు వెలువరించింది. వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం అందించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఆ ప్రాంతాల్లో -మిగతా 2 లో

# కేసీఆర్ పాలనలో యూరియా కొరత లేదు

- ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా
- అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు
- ప్రజలకు కూడా కేసీఆర్ పాలనంటే తెలిసింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్**
మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస -మిగతా 2 లో



# సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

- దొంగతనానికి వచ్చి హత్య చేసినట్లు గుర్తింపు
- బాలుడిని అదుపులోకి తీసుకుని విచారణ

**హైదరాబాద్,**
నగరాన్ని కలచివేసిన కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. 12 ఏళ్ల బాలికను హత్య చేసిన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా పోలీసులు అనుమానితులపై దృష్టి సారించగా, సహస్ర ఇంటికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పదవ తరగతి విద్యార్థి ఈ హత్యకు కారణమని తేలింది. అతడు దొంగతనం కోసం సహస్ర ఇంట్లోకి వెళ్లగా, ఆ సమయంలో బాలికను చూసి భయపడి ఆమెను హతమార్చినట్లు- -మిగతా 2 లో

## యూరియా కొరత పేరిట
# చెప్పుల రాజకీయం

- కావాలనే రైతులను బజారుకీడుస్తున్నారు
- కేంద్రం నుంచి యూరియా సరఫరాలో కొంత ఆలస్యం
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు వెల్లడి



**సిద్దిపేట**
ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేటలో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది కావాలని యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో -మిగతా 2 లో

# త్వరలో భారత్‌లో ఓపెన్ ఏఐ తొలి ఆఫీస్..

- ఉద్యోగ నియామకాలు చేపట్టిన సంస్థ..!




**న్యూఢిల్లీ,**
చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్‌ఏఐ భారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించడంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. ఇందులో భాగంగానే ఇటీవలే 'చాట్‌జీపీటీ గో' పేరుతో సరికొత్త, చవకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. కేవలం రూ.399కే ఈ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. భారత్‌లో ఓపెన్ ఏఐ టూల్స్‌కు మంచి డిమాండ్ దృష్ట్యా భారత వినియోగదారులకు చవకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను తెచ్చింది. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో తన తొలి ఆఫీస్‌ను ఓపెన్ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.ఈ ఏడాది చివరికల్లా -మిగతా 2 లో

# కాళేశ్వరం నివేదికపై స్టే ఇవ్వలేం

(మొదటి తరువాయి)

సీరియస్ అయింది. ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు-ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

(మొదటి తరువాయి)

భవనం వైపునున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాలరీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయటపెట్టింది. అనంతరం పార్లమెంట్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

# కేసీఆర్ పాలనలో యూరియా కొరత లేదు

(మొదటి తరువాయి)



పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు- చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు- చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది' అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు- డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించే వారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటు-కు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు.

## వీధికుక్కల బెడదపై సుప్రీం కీలక ఆదేశాలు

(మొదటి తరువాయి)

మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పాటు-చేయాలని వెల్లడించింది. దీనిని ధిక్కరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. వీధి కుక్కల బెడదను తగ్గించే క్రమంలో సుప్రీం ఈ ఆదేశాలు ఇచ్చింది.
ఎట్టి పరిస్థితుల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటు-చేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకొని ఈ ఆదేశాలు జారీచేస్తున్నట్లు- చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో నడిచేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటు-వంటి పద్ధతికి స్వస్తి పలకాలని అభిప్రాయపడింది.దిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలంటూ ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తంచేసిన ద్విసభ్య ధర్మాసనం దిల్లీలో అవి ఎక్కడా కనిపించ డానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది. ఈ ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈసందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ ఎనిమిది వారాలకు వాయిదా వేసింది.

## త్వరలో భారత్‌లో ఓపెన్ ఏఐ తొలి ఆఫీస్..

(మొదటి తరువాయి)

దేశరాజధాని న్యూ ఢిల్లీ లో కార్యాలయం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భారత్‌లో చాట్ జీపీటీ వినియోగం గణనీయంగా పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టినట్లు తెలిపాయి. ఈ మేరకు కంపెనీ వర్గాలను ఊటంకిస్తూ ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. మరోవైపు భారత్‌లో ఏఐకి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ఓపెన్ ఏఐ సీఈవో సామ్ ఆల్ట్‌మాన్ అన్నారు. భారత్‌లో తొలి ఆఫీస్‌ను ప్రారంభించి స్థానిక టీమ్‌ను ఏర్పాటు చేయడం, ఆ మిషన్‌కు కట్టుబడి భారత్‌లో కృత్రిమ మేధను మరింత అందుబాటులోకి తెస్తామన్న నిబద్ధతకు ఇది తొలి మొట్టు అని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు

## సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

(మొదటి తరువాయి)

విచారణలో వెల్లడైంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. సహస్ర హత్య వెనుక ఉన్న నిజం వెలుగులోకి రావడంతో, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనతో కూకట్‌పల్లి ప్రాంతం తీవ్ర కలకలం రేపింది. చిన్నారి హత్యకు కారణమైన నిందితుడు ఒక స్కూల్ విద్యార్థి కావడం స్థానికులను మరింత షాక్‌కు గురి చేసింది. ప్రస్తుతం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# మండలానికో అంబులెన్స్

(మొదటి తరువాయి)

ఇస్తున్నామని చెప్పారు. ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే.. ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క. ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేస్తున్నట్లు- చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ.17 వేల కోట్లు- ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు- చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

(మొదటి తరువాయి)

కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## 25న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి తరువాయి)

సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచాం పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది. దీనికోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.
కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు-గా తెలుస్తోంది.

## యూరియా కొరత పేరిట చెప్పల రాజకీయం

(మొదటి తరువాయి)

తెలంగాణకు తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. రైతులందరికి సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశించారు. రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని.. అలాగే ఆందోళన చెంద వద్దంటూ రైతులకు సూచించారు. ఇక ఫ్లెక్సీల కోసం దిగజారి రాజకీయం తాము చేయమని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ సైతం రాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు. రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతున్నారంటూ ప్రధాని మోదీపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం సమ దృష్టితో.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాల్లో 26 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 8 కోట్లు- కేటాయించారని వివరించారు. కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

## 2025 ఆగస్టు 23, శనివారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
భాద్రపద మాసం (అమాంత ప్రారంభం)
శుక్లపక్షం
తిథి
అమావాస్య: ఆగస్టు 22 ఉద. 08:49- ఆగస్టు 23 ఉద. 06:36 వరకు
శుక్ల ప్రతిపద: ఆగస్టు 23 ఉద. 06:36 -ఆగస్టు 24 ఉద. 04:45 వరకు
నక్షత్రం
ఆశ్లేష: ఆగస్టు 22 రా. 01:14 - ఆగస్టు 23 రా. 12:08 వరకు
మఖ: ఆగస్టు 23 రా. 12:08 - ఆగస్టు 24 రా. 11:28 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:27 - 5:13
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 - 12:46
అమృతకాలం: ఉదయం 8:44 - 10:15
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 9:08 - 10:39
యమగండం: ఉదయం 1:43 - 3:14
గులిక కాలం: ఉదయం 6:03 - 7:35
- దుర్ముహూర్తం: ఉదయం 6:03 - 6:54 ఉదయం 6:54 - 7:46
వర్జ్యం: ఉదయం 8:44 - 10:15

# కుక్కలు లేని ఆనిమల్ కేర్ సెంటర్

## ప్రమాదంలో ప్రజల ప్రాణాలు!



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : నాగర్‌కర్నూల్ జిల్లా చెందాయిపల్లి శివారులో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన ఎనిమల్ కేర్ సెంటర్ ప్రస్తుతం తీవ్ర విమర్శలకు గురవుతోంది. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం, పేరుకు మాత్రమే కేర్ సెంటర్‌గా నిలిచింది. వాస్తవంగా అక్కడ ఒక్క కుక్క కూడా కనిపించదు. వైద్యులు లేరు, సిబ్బంది లేరు, అవసరమైన వసతులు ఏవీ ఏర్పాటు చేయలేదు. నిర్మాణం పూర్తయినప్పటి నుంచి కేంద్రం మూతపడ్డట్టే ఉంది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కుక్కల దాడుల్లో చిన్నారి మరణం, బాడీ బిల్డర్ రేబిస్ వ్యాధితో మృతి చెందడం వంటి ఘటనలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. కుక్కల దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో, ప్రజల భద్రత కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రేబిస్ వ్యాధి నివారణకు అవసరమైన వ్యాక్సిన్లు, యాంటీ రేబిస్ ఇంజెక్షన్లు జిల్లా హాస్పిటల్‌లో అందుబాటులో లేకపోవడం, మున్సిపల్ శాఖ, వెటర్నరీ డిపార్ట్మెంట్‌ల నిర్లక్ష్యం ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతోంది. కేంద్రంలో స్టెరిలైజేషన్, స్ప్రెయింగ్, క్యాస్ట్రేషన్ వంటి ప్రక్రియలు చేపట్టి, కుక్కల పునరుత్పత్తిని నియంత్రించాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, వీటికి సంబంధించి వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణాలు కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఈ సమస్యను చిన్నదిగా కాకుండా ప్రాధాన్యత గల అంశంగా పరిగణించాలని స్థానిక నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ టౌన్ ప్రెసిడెంట్ చెవ్వ ప్రమోద్ కుమార్, జనరల్ సెక్రటరీలు వారధి శీను, కొండకింది జగదీశ్వర్ రెడ్డి, తాడూరు మండల ప్రెసిడెంట్ చీలా సుదర్శన్, రూరల్ జనరల్ సెక్రటరీ గోపాల బాల మల్లయ్య, మండల సెక్రటరీ రాచూరి బాలరాజు, నాగనూల్ బూత అధ్యక్షుడు పరుశరాములు, ప్రసాదాచారి తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ




**హైదరాబాద్, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన 325 మంది బాధితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), ఎమ్మెల్సీ శంకర్ నాయక్ చేతుల మీదుగా ఈ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ, "గత ప్రభుత్వాలు విస్మరించిన బాధిత కుటుంబాలకు మన ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించి వెలుగులు నింపింది. ఇప్పటివరకు 500 మందికి ఉద్యోగాలు కల్పించగలిగినందుకు గర్వంగా ఉంది" అని భావోద్వేగంతో తెలిపారు. అలాగే CSR ఫండ్స్ ద్వారా దామరచర్ల మండలంలోని మారుమూల గ్రామాల్లో మంచినీటి సదుపాయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, రోడ్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, బీఎల్ఆర్ బ్రదర్స్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భాజపా పిలుపు మేరకు సెక్రటేరియట్ ముట్టడి, అరెస్ట్....



**హైద్రాబాద్, ఆగస్ట్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు పిలుపుమేరకు సెక్రటేరియట్ ముట్టడికి భాజపా నేతలు ప్రయత్నించారు. ఈ సందర్భంగా పోలీసులు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టబోయిన నందకిషోర్ యాదవ్, రాష్ట్ర నాయకులు ఎక్కాల కన్నా, కంచె చంద్రశేఖర్, బాగ్ అంబర్పేట్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి ఏడెల్లి బాలు తదితరులను పోలీసులు అరెస్టు చేసి తదనంతరం విడుదల చేశారు.

## పనుల జాతర కార్యక్రమం ప్రారంభం



**దేవరకొండ,ఆగష్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులు ప్రారంభోత్సవం,పనుల జాతర కార్యక్రమంమైనంపల్లి,మర్రిచెట్టు తండా గ్రామాలలో ఇంకుడు గుంతలు.పసుల కొట్టం పనులను ప్రారంభించిన ప్రత్యేక అధికారి పాండవుల శంకర్, హాజరైన మైనంపల్లి మాజీ ఎంపిటిసి యువజన కాంగ్రెస్ రాష్ట్ర నేత కొర్ర రామ్ సింగ్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు అంబేద్కర్ ఈకార్యక్రమంలో కీర్తి ,పులిజాల వెంకటయ్య,మాజీ ఉపసర్పంచ్, మాజీ వార్డు సభ్యులు శీను,గణేష్,ఎల్లయ్య,జయలాల్ అంగన్వాడి సిబ్బంది,హెల్త్ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

### దామరచర్లలో సిపిఎం వినతి



**దామరచర్ల, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఖరీఫ్ సీజన్ నడుమ దామరచర్ల మండలంలో యూరియా కొరత తీవ్రంగా కనిపిస్తోంది. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద రోజూ యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నా, ఎరువుల లభ్యత లేక తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్, తాహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సురేందర్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నిందలు వేస్తూ కాలయాపన చేస్తున్నాయి. కానీ రైతులకు అవసరమైన యూరియా అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయి. వ్యవసాయ శాఖ ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్ల రైతులు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నాట్లు వేసినా, 20 రోజులు గడిచినా యూరియా అందక పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అన్ని వ్యవసాయ కేంద్రాల్లో యూరియాను సరఫరా చేయాలని, వ్యవసాయ పనిముట్లను సబ్సిడీలో క్లస్టర్ వైస్ కాకుండా గ్రామపంచాయతీ యూనిట్ ఆధారంగా అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతాంగాన్ని సమీకరించి సమస్య పరిష్కారం అయ్యే వరకు సమరశీల పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్, కోటిరెడ్డి, దయానంద్, మట్టారెడ్డి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు. రైతుల పక్షాన ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని వారు కోరుతున్నారు.

## ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనంపై విద్యార్థుల నిరసన



**ఆమనగల్లు, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థాపితమై రెండు దశాబ్దాలు దాటినా ఇప్పటికీ స్వంత భవనం లేకపోవడం విద్యార్థుల ఆవేదనకు దారితీసింది. 2001లో ప్రారంభమైన ఈ కళాశాల నేటికీ తాత్కాలిక గదుల్లో, అరుబయట తరగతులు నిర్వహించుకుంటూ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో రెండు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. దీక్షలను జేఏసీ నాయకులు పంపిశెట్టి రామన్న పూలమాల వేసి ప్రారంభించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే లక్ష్యంతో శాంతియుతంగా దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి. శంకర్ మాట్లాడుతూ, "24 ఏళ్లుగా కళాశాల విద్యార్థులు ఇరుకు గదుల్లో చదువుకుంటున్నారు. ఆరు ముఖ్యమంత్రులు మారినా కళాశాల పరిస్థితి మాత్రం మారలేదు. విద్యాలయాలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఆలయాలుగా ఉండాలి. కానీ ఇక్కడ పశువులు కొట్టంగా మారిన తరగతి గదుల్లో విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇది ఎంత దారుణమైన దుస్థితి!" అని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి పలుమార్లు వినతులు ఇచ్చినా స్పందన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. "ప్రభుత్వం స్పందించకపోతే, రాస్తారోకో, ఛలో కలెక్టరేట్ వంటి ఆందోళనలు తప్పవు" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పూల శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రణయ్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివ శంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఆమనగల్ డివిజన్ కార్యదర్శి కురిమిద్ద శివ, నాయకులు వినోద్, కిరణ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపూర్‌లో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



**కరీంనగర్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో 20 లక్షల ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్తో కలిసి రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే, వారి సమస్యలు తెలుసుకున్నారు. వంద రోజుల పనిలో కృషి చేసిన కార్మికులను సన్మానించి, పశువుల పాకల నిర్మాణానికి ఈజీఎస్ నిధులతో మంజూరైన ప్రొసీడింగ్ కాపీలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొని ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.



# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు



**కూకట్‌పల్లి, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా కెపిహెచ్బి రమ్య గ్రౌండ్‌లో మెగా అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై, అభిమానుల అభినందనలు స్వీకరించారు.అభిమానుల కోరిక మేరకు కేక్ కట్ చేసిన ఆయన, చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "చిరంజీవి గారు సినీ రంగంలో లెజెండ్ మాత్రమే కాక, కోట్లాది మంది హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. ఆయన సేవా కార్యక్రమాలు, ప్రజల పట్ల మమకారం అందరికీ ఆదర్శం" అని పేర్కొన్నారు. వేడుకల్లో మెగా అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సచివాలయం ముట్టడిలో బీజేపీ నేతల అరెస్ట్



**హైదరాబాద్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎం. రామచంద్ర రావు పిలుపు మేరకు, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు, మహిళలకు 2500, తులం బంగారం వంటి హామీలు నెరవేర్చలేదని నిరసనగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగా శ్రీనివాస్ గౌడ్, రాజు మణికంఠ సచివాలయం ముట్టడికి వెళ్లారు. మార్గమధ్యంలో పోలీసులు వారిని అడ్డగించి సెల్‌ఫోన్లు తనిఖీ చేసి, ఖైరతాబాద్ మరియు అఫ్జల్గంజ్ పోలీస్ స్టేషన్లకు తరలించి అరెస్టు చేశారు. ప్రభుత్వ హామీల అమలుపై నిరసన వ్యక్తం చేస్తూ బీజేపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లకు బంగారు పతకం



**హైదరాబాద్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాజా బహదూర్ వెంకట్రామ్ రెడ్డి 156వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని వైఎంసీఏ ఎక్స్-రోడ్ వద్ద నిర్వహించిన వేడుకల్లో, అత్యుత్తమ సేవలందించిన పోలీసు అధికారులకు ఘన సత్కారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ.ఆనంద్, సేవా గౌరవంగా బంగారు పతకం మరియు 5,000 నగదు అందజేశారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఆయనతో పాటు సైబర్ క్రైమ్ విభాగానికి చెందిన కె. సతీష్ రెడ్డి, శ్రీ ఎస్. సురేష్ కూడా సత్కార గ్రహీతలుగా నిలిచారు.రాజా బహదూర్ వెంకట్రామ్ రెడ్డి విద్యా సంస్థ తరఫున నిర్వహించిన ఈ కార్యక్రమంలో తూర్పు జోన్ డీసీపీ బి. బాలస్వామి, కార్యదర్శి తీగల మోహన్ రెడ్డి, అధ్యక్షుడు ఎం.వి. రంగారెడ్డి, ఉపాధ్యక్షురాలు ఎ. సుకన్య రెడ్డి, జాయింట్ సెక్రటరీ వాసుదేవ రెడ్డి, కోశాధికారి జి. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాం మండలంలో 9 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం



**అంతర్గాం, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో అంతర్గాం మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ, అంగన్‌వాడీలు, పంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఉపాధి హామీ పథకం కింద కోకోనట్ ప్లాంటేషన్లు, క్యాటిల్ షెడ్లు, గోట్ షెడ్లు, మ్యాజిక్ సోప్ పిట్లు వంటి పనులకు లక్షలాది రూపాయల నిధులు మంజూరయ్యాయి. మూర్మూర్, గోలివాడ, టీటీఎస్ గ్రామాల్లో పనుల జాతర కార్యక్రమం జోరుగా సాగింది. పాడి పరిశ్రమ అభివృద్ధికి మినీ పాలసీతలీకరణ కేంద్రం, మిల్క్ కూలింగ్ యూనిట్‌లు ప్రారంభమయ్యాయి. రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీతో పాటు గ్రామాల్లో కనీస సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని పేర్కొన్నారు.

# శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ రాక



**శేరిలింగంపల్లి, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆదివారం మియాపూర్ నరేన్ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారు. యువనేత రవీందర్ యాదవ్ పిలుపు మేరకు మియాపూర్, మాదాపూర్, చందానగర్, హాఫిజ్‌పేట్, లింగంపల్లితో పాటు నియోజకవర్గం అంతటినుండి గులాబీ సైనికులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. పార్టీ బలోపేతంపై కేటీఆర్ ప్రసంగించనున్నారని తెలిపారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, పార్టీ మారిన వారితో నష్టం లేదని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఓబీసీ నేత ఎంపిక

### - సామాజిక న్యాయానికి నిదర్శనం



**ఆమనగల్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రధాని నరేంద్ర మోదీ సామాజిక న్యాయ విలువలకు నిబద్ధతగా ఓబీసీ వర్గానికి చెందిన వ్యక్తిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేయడం గర్వకారణమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పేర్కొన్నారు. సి.పి. రాధాకృష్ణన్ సామాన్య ఓబీసీ కుటుంబంలో జన్మించి, పార్లమెంటు సభ్యునిగా, బీజేపీ నాయకునిగా సమాజ సేవకు జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తిదాయక వ్యక్తిగా అభివర్ణించారు. ఎన్డీఏ తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఆయన ఎంపిక, గెలుపు ఓబీసీలతో పాటు దేశ ప్రజలందరికీ గౌరవంగా నిలుస్తుందని అన్నారు.

# బీజేపీ నేతల ముందస్తు అరెస్టు




**బల్మూర్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బల్మూర్ మండల కేంద్రంలో రోడ్డు రహదారి కోసం బీజేపీ పిలుపు మేరకు ధర్నాకు సిద్ధమైన నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజా వ్యతిరేక చర్యగా మండల అధ్యక్షుడు బాలస్వామి యాదవ్ తీవ్రంగా ఖండించారు. సీతారామపురం నుంచి తోడేలు గడ్డ వరకు రహదారి అభివృద్ధి కోసం చేపట్టిన ఉద్యమాన్ని అడ్డుకోవడం ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసినట్లేనని ఆయన విమర్శించారు. "ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుంటే అరెస్టు చేయడం ఏమిటి?" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పెద్ద యాదవ్, సీనియర్ నాయకులు సీతారామరెడ్డి, ప్రధాన కార్యదర్శి సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

### బీజేపీ మండల అధ్యక్షుడు కురుమిద్ద యాదగిరి




**వెల్దండ, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చలో సేవ్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి ముందుగా బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని మండల బీజేపీ అధ్యక్షుడు కురుమిద్ద యాదగిరి తీవ్రంగా ఖండించారు. తెల్లవారుజామున వెల్దండలో జరిగిన ఈ అరెస్టులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుంటే అరెస్టులు చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జర్నల్ సెక్రటరీ మట్ట విష్ణు గౌడ్, వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్, సీనియర్ నాయకులు దుర్గ యాదయ్య, అనిల్ కుమార్, సూద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహనీయుడు రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి ఉత్సవాలు





**వనపర్తి,ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తి రెడ్డి కళ్యాణ మండపం, నాగవరంలో మహనీయుడు రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తలకంటి నారాయణరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సభలో మాట్లాడుతూ రాజా బహదూర్ వెంకట రామారెడ్డి నిజాం కాలంలో ఉన్నత పోలీసు అధికారిగా సేవలందించారని, ఐక్యతకు మారుపేరుగా నిలిచారని, పేద కులాలను ఉద్ధరించే దిశగా తన సంపాదన అంతా వినియోగించి ఆ కాలంలోనే రెడ్డి హాస్టల్‌ను ఏర్పాటు చేసి మహనీయుడిగా నిలిచారని నాయకులు కొనియాడారు. ప్రత్యేక కార్యక్రమంగా ఈ ఏడాది కూడా పలువురు రెడ్డి ఉద్యోగులను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేశారు. పుచ్చల నిఖిల్‌కు రూ.25,000, వర్షిత్ కుమార్ రెడ్డికి రూ.20,000, హరిప్రియకు రూ.20,000, కృష్ణప్రియకు రూ.20,000, ప్రదీప్ కుమార్ రెడ్డికి రూ.15,000 ఉపకార వేతనాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, మహబూబ్‌నగర్ -వనపర్తి జిల్లాలకు చెందిన రెడ్డి సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యదర్శి మెగా రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి,యోగానంద రెడ్డి, శేషిరెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు కూడా పాల్గొని మహనీయుడి జయంతిని ఘనంగా నిర్వహించారు.

# వనపర్తి మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి,ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జాతర కార్యక్రమాల సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, నిర్మాణాలను ప్రారంభించారు. వెంకటాపురం గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం అంకూరు గ్రామం వద్ద వనపర్తి రోడ్డుపై కొత్త హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చిమనగుంటపల్లి సమీపంలో నిర్మించిన రెండు హై లెవెల్ బ్రిడ్జిలను ప్రారంభించారు. అలాగే చిట్యాల గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు రవి కిరణ్, మైనార్టీ నాయకుడు రహీం, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సంబంధిత శాఖాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ తండాలో మొబైల్ హెల్త్ క్యాంప్

### ఆరోగ్యంపై ఐక్యత ఫౌండేషన్ ప్రత్యేక దృష్టి



**ఆమనగల్, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజల ఆరోగ్యం, మారుతున్న జీవనశైలిని దృష్టిలో ఉంచుకొని, ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మరియు టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన ఆర్గానిక్ హెల్త్ కిట్స్‌ను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మల్లేశ్ నాయక్, ఫౌండేషన్ సభ్యులు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థుల ఆరోగ్యంపై చైతన్యం కల్పించేలా ఈ క్యాంప్ సాగింది.

# గ్రామీణాభివృద్ధికి పనుల జాతర"

కప్పాటి పాండురంగా రెడ్డి



**కందుకూరు, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం బాచుపల్లిలో "పనుల జాతర" కార్యక్రమంలో పాల్గొన్న మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,199 కోట్లతో లక్షకు పైగా పనులు చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద రూ. 80,000తో నిర్మించిన పశువుల సెడ్, రూ. 25,000తో నిర్మించనున్న కంపోస్టు పిట్‌కు శంకుస్థాపన చేశారు. మార్చి 2026 నాటికి అన్ని పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ జాతరలో అంగన్‌వాడీలు, పాఠశాల మరుగుదొడ్లు, చెరువులు, రోడ్లు, చెక్‌డ్యామ్‌లు వంటి అనేక గ్రామీణ పనులు ప్రజా ఉద్యమంగా కొనసాగనున్నాయని పాండురంగా రెడ్డి పేర్కొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మద్దెల రాములు, మాజీ సర్పంచ్ యలాల శ్రీనివాస్, కాంగ్రెస్ నేత చెవులపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదల కలలు సాకారం

– ఎమ్మెల్యే విజయరమణారావు



**ఎలిగేడు, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ నమూనా గృహాన్ని శుక్రవారం ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. ఇప్పటివరకు 2800 ఇండ్లు మంజూరయ్యాయి, మిగిలిన 700 ఇండ్లు వారం రోజుల్లో మంజూరవుతాయి" అని తెలిపారు. రాష్ట్రంలో 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు ఎకరాకు 6000, వడ్లకు 500 బోనస్, రేషన్ కార్డుల మంజూరు వంటి 10 సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని వివరించారు. "ఇది మాటల ప్రభుత్వం కాదు, పనిచేసే ప్రజా ప్రభుత్వం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్ రావు, ఏఈ నవ్య, సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సామా రాజేశ్వర్ రెడ్డి, అర్షణపల్లి వెంకటేశ్వర్లు, తాటిపల్లి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



**మంచాల, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ఆర్థిక భరోసా కల్పించడంలో ప్రభుత్వం కీలకంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంచాల మండలంలోని 15 మంది లబ్దిదారులకు ?5,91,000 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ నాయకులు అనంగల్ల యాదయ్య, జిలమోని సత్తయ్య, ఎండి సలాం, కావలి శ్రీనివాస్, మాధగోని జంగయ్య గౌడ్, వింజమూరు యాదగిరి రెడ్డి, బుట్టి కృష్ణ, వెదిరే సికిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 'ప్రతి అర్హుడు ఈ నిధిని సద్వినియోగం చేసుకోవాలి" అని విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు.

# రామగుండం 1వ డివిజన్‌లో చెట్ల మొక్కల పంపిణీ



**రామగుండం, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ ఆదేశాల మేరకు పీకే రామయ్య కాలనీ బస్తి దవఖానలో చెట్ల మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అర్పిలు రాణి, సరిత గార్ల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీ మరియు పీకే రామయ్య కాలనీ ప్రజలకు మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్, డివిజన్ అధికారి అభినవ్ హాజరై, "ప్రతి ఇంట్లో మొక్కలు నాటి, ప్రతిరోజూ నీళ్లు పోసి సంరక్షించాలి" అని సూచించారు. గుర్రాల మల్లేష్ యాదవ్ ఒకటవ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్.

# కోటపల్లిలో పంట నష్టంపై మంత్రి వివేక్ స్పందన



**మంచిర్యాల, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కోటపల్లి మండలంలోని దేవులవాడ గ్రామంలో రూ. 15 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్, సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మునిగిన పంట పొలాలను పరిశీలించారు . అనంతరం కొల్లూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల బాబరు చెలుక, సుందరశాల, రాంపూర్, దేవులవాడ, వెంచపల్లి ప్రాంతాల్లో బ్యాక్ వాటర్ కారణంగా ప్రతి సంవత్సరం రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టును తుమ్మిదిహెట్టి నుంచి మార్చారని నేను అప్పుడే చెప్పాను" అని విమర్శించారు. ప్రాజెక్టుకు కరకట్టలు నిర్మించాలని సంబంధిత మంత్రిని కోరినట్లు తెలిపారు. ఉత్తంకుమార్ రెడ్డి వరద నియంత్రణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వెల్లడించారు. "ఇక్కడ జరిగిన నష్టంపై ఎంక్వయిరీ కమిషన్ వేసి విచారణ జరపాలని కోరతాను" అని అన్నారు. ఇటీవల వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదరణ కల్పిస్తుందని, ఇప్పటికే సర్వే చేయాలని అధికారులకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

## సెయింట్ జార్జ్ స్కూల్ భూకబ్జా పై రెవిన్యూ శాఖ చర్య

-కొత్తపల్లి ప్రజలకు పార్కు ఏర్పాటు చేయాలి



**కరీంనగర్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొత్తపల్లి మండల పరిధిలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ రహదారి కోసం ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసినట్లు రెవిన్యూ అధికారులు గుర్తించి, తక్షణమే కందుకం తీసినట్లు సమాచారం. ఈ చర్యపై ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్బి) పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్బి ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ, "స్కూల్ యాజమాన్యం మరియు సంబంధిత వ్యక్తులపై ల్యాండ్ గ్రాబింగ్ మరియు క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అలాగే శ్రీ సచ్చిదానంద స్వామి (రామాలయం) ట్రస్టు, వీరబ్రహ్మేంద్ర స్వామి మరియు ప్రభుత్వ కుంట శిఖం భూములకు సర్వేయర్ ద్వారా హద్దులు ఏర్పాటు చేయాలి" అని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని ప్రజల అవసరాల కోసం వినియోగించాలన్న ఉద్దేశంతో, కొత్తపల్లి ప్రజల కోసం పార్కు ఏర్పాటు చేయాలని ఏఐఎఫ్బి పార్టీ కోరుతోంది. ఈ చర్యలు చేపట్టిన కరీంనగర్ ఆర్డీవో మరియు కొత్తపల్లి ఎంఆర్వోలకు ఏఐఎఫ్బి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

**షాద్‌నగర్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



కేశంపేట మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో పోచమ్మ అమ్మవారికి బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దల సమక్షంలో మహిళలు బోనాలతో మొక్కుబడులు తీర్చుకుంటూ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ సర్పంచులు, డిప్యూటీ సర్పంచులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "బోనాలతో నీ సన్నిధికి వచ్చాం, ఆశీర్వదించు తల్లి" అనే నినాదంతో గ్రామం అంతా భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుఖశాంతులతో ఉండాలని ప్రజలు ఆకాంక్షించారు.

# హౌస్ అరెస్ట్‌పై ఎమ్మెల్సీ అంజి రెడ్డి ఆగ్రహం



**సంగారెడ్డి, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ అంజి రెడ్డిని పోలీసులు రామచంద్రపురంలోని ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేయడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వం హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతోంది. ప్రతిపక్ష నాయకులను అణచివేయడానికి అధికార యంత్రాంగాన్ని ఉపయోగించడం ప్రజాస్వామ్య విరుద్ధం. నిర్బంధాలతో కార్యక్రమాలను అడ్డుకోవడం దురదృష్టకరం" అని విమర్శించారు.

# శాయంపేటలో పనుల జాతరకు ఘన ప్రారంభం



**శాయంపేట, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పల్లె అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పనుల జాతర కార్యక్రమంలో భాగంగా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాయంపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. యంజేపీ స్కూల్ వద్ద రూ. 20 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి, వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. రూ. 3 లక్షల నిధులతో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విద్యార్థి జగన్ తయారుచేసిన హ్యాండ్ క్రాఫ్ట్‌ను ఎమ్మెల్యేకు అందజేయడం విశేషం. "పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది. గత పాలకులు గ్రామాలను నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నాం" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యూరియా మిగులు స్టాక్‌పై వివరణ ఇవ్వాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సిరిసిల్ల పట్టణంలో బీజేపీ మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ, గత రబీ సీజన్లో పంపిన మిగులు యూరియా ఎటు పోయిందో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. "రాష్ట్ర ప్రభుత్వం చేసే పొరపాట్లను కేంద్రంపై నెట్టడం సరికాదు. అవసరమైన యూరియా రిక్వైర్మెంట్‌ను ముందుగానే తెలియజేయకపోవడం వల్లే సమస్యలు ఏర్పడ్డాయి. కేంద్రం పంపించేందుకు సిద్ధంగా ఉంది" అని పేర్కొన్నారు. అలాగే బీహార్ ఎన్నికలపై ఈసీపై ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బర్కం వెంకటలక్ష్మి, శీలం రాజు, మండల అధ్యక్షులు రేపాక రామచంద్రం, మిరాల్కర్ బాలాజీ, కోడె రమేష్, సొల్ల క్రాంతి కుమార్, మోకిలే విజయేందర్, బూరుగుపల్లి పరమేష్, బుర్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



**మెగాస్టార్ చిరంజీవి 70 వ జన్మదిన వేడుకలు కరీంనగర్ గీతా భవన్ చౌరస్తాలో అంగరంగ వైభవంగా నిర్వహించిన అభిమానులు.**

## స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లకు పైగా గడిచిన కుల వివక్షత కొనసాగడం సిగ్గుచేటు

-దళితుడు కులాంతర వివాహం చేసుకున్నాడని కారణంగా సామూహికంగా బహిష్కరించడం అత్యంత అన్యాయం

-కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున




**నల్లగొండ ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చిట్యాల మండల కేంద్రంలో ఒక దళిత యువకుడు బీసీ యాదవ కులానికి చెందిన యువతిని వివాహం చేసుకున్నారనే కారణంతో, యాదవులంతా కలిసి గ్రామ సభ పెట్టి దళితులను డప్పు కొట్టడానికి మరియు కూలీకి పిలవకూడదని, డ్రైవర్లుగా తీసుకోకూడదని తీర్మానం చేసి కాగితం రాసి సంతకాలు చేయడం బహిరంగంగా బహిరంగపరచడం సామూహికంగా బహిష్కరించడం దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఘోరమైన చర్య అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిట్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నాగార్జున మాట్లాడుతూ: స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లకు పైగా గడిచినా కుల వివక్ష కొనసాగడం సిగ్గుచేటు. గత పది రోజులుగా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దౌర్భాగ్యం. ప్రస్తుతం చిట్యాలలో అలజడి వాతావరణం నెలకొందిబీ దళితులు ప్రాణభయంతో ఉన్నారు. దళిత యువకులపై దాడులు చేసి తీవ్రంగా గాయపరిచారని, తలలు పగలగొట్టారు, తీవ్రంగా దౌర్జన్యం జరిగిందని తెలిపారు. దళితులపై జరిగిన ఈ దౌర్జన్యం, అవమానం, సామూహిక బహిష్కరణపై బాధ్యులైన వారిపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని చిట్యాల ఎస్ఐకి వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో కుల వివక్ష పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి ఒంటెపాక కృష్ణ, చిట్యాల మండల కార్యదర్శి బొడ్డు బాబురావు, ఎల్లేష్, జిట్ట మల్లేష్, వెంకటేశ్వర్లు, రమేషు, వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పనుల జాతర 2025



**దేవరకొండ, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పల్లె పనుల జాతర 2025 కార్యక్రమం శుక్రవారం ఎర్రారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో జాతరలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభలో బర్రెల షెడ్లు,కోళ్ల షెడ్డు ,గొర్రెల షెడ్లు, చెక్ డ్యామ్ లు బోర్ వెల్ రీఛార్జ్ పిట్ , వ్యవసాయ బావుల నిర్మాణం, పండ్ల తోట పెంపకం ,వానపాముల ఎరువు తయారీ నిర్మాణం, మొదలగు పనులపై గ్రామ సభలో వివరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరి ,టెక్నికల్ అసిస్టెంట్ మదన్ లాల్, అక్రమ్, గోరటి సాయికుమార్ , షకిల్ బాబా, ఆంజనేయులు, గ్రామ ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన లక్ష్మీనరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ



**బాలాపూర్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిను మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కాలనీలో అభివృద్ధి అవసరాలు, అసోసియేషన్ భవిష్యత్ ప్రణాళికలపై ఎమ్మెల్యేతో చర్చించారు. కాలనీ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పన్నాల తులసి రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు పాలమూరు రాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొత్త రాజేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు పగిళ్ల వెంకటేష్, కోశాధికారి బైకారులు మురళీధర్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు తగు చర్యలు

జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్

**దుర్గి. ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దోమలు వృద్ధి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ అన్నారు. ఫ్రైడే - డ్రైడే పనులలో భాగంగా మండల కేంద్రమైన దుర్గి హరిజన వాడలో ఆరోగ్య సిబ్బంది చేస్తున్న పనులను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిబ్బందికి తగు సూచనలు. చేశారు. ప్రజలు దోమ తెరలు వాడాలని, దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలు వచ్చె అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా వుండాలన్నారు. ఈకార్యక్రమంలో మాచర్ల మలేరియా సబ్ యూనిట్ అధికారి డి.లక్ష్మయ్య, సూపరవైజర్ టి.నాగేశ్వరరావు, స్థానిక పిహెచ్ సి సిహెచ్ ఓ డి.కల్పన,సద్గురు బాబు, కార్యకర్త మస్తానమ్మ,ఆశాలు పాల్గొన్నారు.

## అమ్రాబాద్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన మంత్రికి ఘన స్వాగతం



**అమ్రాబాద్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమ్రాబాద్ మండల పరిధిలోని దోమల పెంట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనటానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డిలకు మన్ననూర్ గ్రామంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మంత్రివర్యులకు శాలువ కప్పి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బీజేపీ నేతల ముందస్తు అరెస్టు



**ఎలిగేడు, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి శుక్రవారం బయలుదేరిన బీజేపీ నాయకులను ఎలిగేడు ఎస్సై సత్యనారాయణ ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పాలనతో ప్రతిపక్ష నాయకులను అణచివేయడానికి ముందస్తు అరెస్టులు చేస్తోంది. ఉద్యమాన్ని అణచే ప్రయత్నం ఫలించదు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుంది" అని పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో మండల అధ్యక్షుడు గాద రంజిత్ రెడ్డి, గర్రెపల్లి నారాయణస్వామి, అడ్డగుంట తిరుపతి గౌడ్, కొత్తిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, రాయపాక మనోహర్, గంగయ్య, పరశురాములు, రవీందర్, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. ఈ ఘటనపై బీజేపీ వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

## బహదురుపల్లి కాలనీల అభివృద్ధిపై స్పందించిన కాంగ్రెస్ ఇంచార్జ్ హన్మంత్ రెడ్డి



**బాచుపల్లి, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి 13వ వార్డు, వినాయక నగర్ కాలనీలో మౌలిక సదుపాయాల లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిను బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో కలసి వివరించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజల సమస్యలు అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాను" అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు ఎండి సలీమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగభూషణం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ కు కెసిఆర్ గతే పడుతుంది...

-యువమోర్చ నేత యశ్వంత్...




**అంబర్పేట్, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రజా ఉద్యమాల కోసం సెక్రటేరియట్ ముట్టడికి బయలుదేరితే బిజెపి కార్యకర్తలను రేవంత్ రెడ్డి సర్కారు అక్రమ అరెస్టులు చేయిస్తుందనీ భాజాపా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ ఆరోపించారు. భాజపా పార్టీ చీఫ్ రామచందర్ రావు ఆదేశాల మేరకు సెక్రటేరియట్ ముట్టడికి తాము వెళు ంటే పోలీసులు అక్రమ అరెస్టుకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. కెసిఆర్ కి పట్టిన గతే రేవంత్ రెడ్డి కూడా పడుతుందనీ, ఖబర్దార్ కాంగ్రెస్ అంటూ కాంగ్రెస్ను హెచ్చరించారు.

## సిఐ చరమంద రాజుకు అరుదైన గౌరవం

ఎస్పీ చేతుల మీదుగా ఎస్పీ రివార్డ్



**సూర్యాపేట, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మఠంపల్లి మండలానికి చెందిన మర్డర్ కేసు నిందితుడు, ఆరు సంవత్సరాలుగా పరారీలో ఉన్న వ్యక్తిని పట్టుకుని కోర్టు ముందు ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించిన హుజూర్‌నగర్ సిఐ గజ్జె చరమంద రాజుకి సూర్యాపేట ఎస్పీ నరసింహులు క్యాష్ రివార్డ్ అందజేశారు. ఈ అరుదైన గౌరవం ఆమనగల్ వాసి అయిన చరమంద రాజుకు దక్కడం గర్వకారణమని పలువురు అభినందనలు తెలిపారు. నిష్ఠతో, ధైర్యంతో నిందితుడిని పట్టుకుని న్యాయబద్ధంగా రిమాండ్‌కు తరలించడం పోలీసు వ్యవస్థలో ఆదర్శంగా నిలుస్తోంది. ఎస్పీ నరసింహులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "చట్టాన్ని అమలు చేయడంలో చురుకైన అధికారులకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా పోలీస్ వ్యవస్థ బలోపేతం అవుతుంది" అని పేర్కొన్నారు.

## మామ మామ అని మచ్చిక చేసుకుని మా బ్రతుకులు రోడ్డు కీర్చారు




**నల్లగొండ ,ఆగస్టు 22( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మార్వాడీలు మొదట హోల్ సేల్ వ్యాపారం కోసం బ్యాగులతో వ్యాపారం కోసం మామ మామ అనుకుంటూ తెలంగాణకు వచ్చిన మార్వాడీలు ఈరోజు మా నెత్తిన తాండవం చేస్తుంటే ప్రభుత్వానికి కట్టవలసిన టాక్సీలు పట్టకుండా నకిలీ వస్తువులను తక్కువ ధరల్లో విక్రయిస్తూ మా వ్యాపారాలను దెబ్బతీయడం తో ఉపాధి కోల్పోయిన కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని మార్వాడిలు నకిలీ వస్తువులు కాకుండా నాణ్యమైన వస్తువులు ఖచ్చితమైన ధరతో అమ్మాలని మేము చేస్తున్న న్యాయపోరాటానికి తెలంగాణ ప్రభుత్వం మమ్ములను అరెస్టు చేయడం ఎంతవరకు కరెక్ట్..?మా బాధలు మా గోసలు మీ కంటికి కనబడటం లేదా..? తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొని మార్వాడీల అరాచకాలను నియంత్రణ చేస్తారా లేదా? మా బతుకులను మార్చండి.. ఎందరో వ్యాపారస్తులు మార్వాడీ ల అరాచకాలకు తట్టుకోలేక చిరు వ్యాపారస్తులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి అవి మీకు కనిపించడం లేదా మీరు నియంత్రణ చేయకుంటే.. మేము గో బ్యాక్ మార్వాడి నినాదాన్ని మరింత ఉధృతం చేయక తప్పదు అంటూ హెచ్చరించారు.

## ఎలిగేడు మండలంలో పనుల జాతరతో గ్రామాల అభివృద్ధి



**ఎలిగేడు, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమం ఎలిగేడు మండలంలో గ్రామాభివృద్ధికి దోహదపడుతోంది. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పశు వుల పాకల నిర్మాణం, ఈజీఎస్ రోడ్లు, గొర్రెల షెడ్లు, ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు వంటి పలు పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు 12 అభివృద్ధి పనులను గుర్తించి రూ.9.80 లక్షల అంచనాతో పనులు ప్రారంభించినట్లు ఏపీవో సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ రావు, ఎంపీఓ కిరణ్, టిఏ రంజిత్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. "పనుల జాతర ద్వారా గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఎంపీడీవో భాస్కర్ రావు పేర్కొన్నారు.

## ఆర్ఎఎఫ్ ఫ్లాగ్ మార్చ్‌తో కరీంనగర్‌లో శాంతి భద్రతల బలోపేతం



**కరీంనగర్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మతపరంగా సున్నితమైన ప్రాంతాల్లో 99వ ఆర్ఎఎఫ్ బెటాలియన్తో కలిసి పోలీస్ కమిషనరేట్ అధికారులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ, "ప్రజలకు భరోసా కల్పించడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలను నివారించడం, ఆర్ఎఎఫ్ సిబ్బందికి ప్రాంతాలపై అవగాహన పెంచడం" ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. గాంధీ చౌక్, నాకా చౌక్, హుస్సేనిపుర, బోట్ చౌక్, కమాన్ చౌక్ ప్రాంతాల్లో గస్తీ నిర్వహించి మాక్ డ్రిల్స్, శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించారు. "ఇది శాంతి భద్రతల పరిరక్షణకు ముందస్తు చర్య" అని కమిషనర్ పేర్కొన్నారు.

# హుస్నాబాద్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం



**హుస్నాబాద్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అక్కన్నపేట మండలంలోని మల్ చెరువు తండా, గోవర్ధనగిరి గ్రామాల్లో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన అంగన్వాడీ భవనాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. అలాగే జడ్పీ రోడ్డు నుండి ఇప్పలపల్లి వరకు రూ.107 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామ మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేసిన మంత్రి, మీడియా సమావేశంలో మాట్లాడుతూ “ప్రతి గ్రామానికి మౌలిక వసతులు, మహిళా సంక్షేమం, శిశు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది” అని తెలిపారు.

# పెగడపెల్లి మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి అడ్లూరి



**పెగడపెల్లి, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం నాడు శంకుస్థాపనలు చేశారు. జిల్లా అదనపు కలెక్టర్, ఆర్డీవో, జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదట లింగాపూర్ గ్రామంలో పర్యటించిన మంత్రి, ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. నిధుల ద్వారా రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. తర్వాత మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రూ.16,30,500 విలువైన 53 చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఐతుపెల్లి గ్రామంలో నేషనల్ హెల్త్ మిషన్ నిధులతో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సేవ్ హైదరాబాద్ అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

ఆకుల శ్రీవాణి



**సరూర్‌నగర్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ, సేవ్ హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలపడం ప్రతి పౌరుడి హక్కు అని, అక్రమ అరెస్టులతో బీజేపీ కార్యకర్తలను భయపెట్టే ప్రయత్నాలు ఫలించవని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తే తప్ప ప్రజా సమస్యలకు పరిష్కారం రాదని, రాబోయే రోజుల్లో బీజేపీ పోరాటాలు మరింత ఉధృతంగా కొనసాగుతాయని ఆకుల శ్రీవాణి హెచ్చరించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడంలో బీజేపీ వెనుకడుగు వేయదని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# “మనమంతా హిందువులం

మనమంతా సోదరులం” నినాదంతో ఎస్సీ తెగల ఆత్మీయ సమ్మేళనం



**కరీంనగర్, ఆగస్టు22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ వైశ్య భవనంలో జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఎస్సీ సంచార తెగల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. కులాల మధ్య సమరసతా భావం పెంపొందించాలన్న లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు తెగల పెద్దలను సన్మానించారు. “కులం పేరుతో భేదాలు చూపొద్దు, సమాజంలో సమానత్వం పెంపొందించాలి” అని వేదిక నేతలు పిలుపునిచ్చారు.

# జనహిత పాదయాత్రను విజయవంతం చేద్దాం

– నగర కాంగ్రెస్ సమాయత్తం



**కరీంనగర్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఈ నెల 24న చొప్పదండి నియోజకవర్గంలో జరగనున్న జనహిత పాదయాత్ర మరియు 25న శ్రమదానం కార్యక్రమాలను విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ముకరంపురలోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సమాయత్త సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పాదయాత్రలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి జిల్లా మంత్రులు, శాసన సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొననున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఈ యాత్ర వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. నగరంలోని 66 డివిజన్ల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరిన నరేందర్ రెడ్డి, ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. గంగాధర మండలం ఉప్పరిమల్యాల నుండి ప్రారంభమై కురిక్యాల చౌరస్తా మీదుగా గంగాధర వరకు పాదయాత్ర కొనసాగనుంది. 25న ప్రభుత్వ పాఠశాలలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి తాజ్, సీనియర్ నాయకులు సమద్ నవాబ్, చర్ల పద్మ, దన్న సింగ్, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ మాతా సేవా సమితి వారి ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లు పిల్లలకి అక్షరాభ్యాసం...



**హైదరాబాద్, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: శ్రీ మాత సేవాసమితి వారి ఆధ్వర్యంలో
హైదరాబాద్ సనత్ నగర్ లో అంగన్వాడి సెంటర్లు పిల్లలకి అక్షరాభ్యాసం అక్షరాభ్యాసం జరిగింది. ఈ సందర్భంగా శ్రీమాతా సేవా సమితి అధ్యక్షురాలు కుసుమ విజయ మాట్లాడుతూ విద్యార్థులకు పలకలు, బిస్కెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామం సూర్యాపేట జిల్లా మోతే గ్రామంలో పెద్దవారికి ఆశ్రమలు, ఐదు రోజులు అన్నతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళా యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీమతి కృష్ణవేణి పేదవారిపట్ల ప్రేమ పెద్దలపట్ల గౌరవం ఎన్నో సేవా కార్యక్రమాలు మా సంస్థ ద్వారా చేస్తూ ఉన్నారని, వారి కుటుంబ సభ్యులకి భగవంతుని దీవెనలు ఎల్లవేళలా ఉండును గాక దీర్ఘాయుష్మాన్ భవసంస్థ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాననీ కుసుమ విజయ తెలిపారు. ఇదిలా ఉండగా శ్రీమతి కృష్ణవేణి రమేష్ చంద్ర గౌడ్ ల కుమారుని పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కుసుమ విజయ సభ్యులు తో పాటు, సంస్థ గౌరవ అధ్యక్షురాలు రమాదేవి రెడ్డి శోభారాణి, రాధిక, కమల, కళా ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కూలీల అడ్డాలో కనీస సౌకర్యాలు కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య



**యాచారం,ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం యాచారం మండల కేంద్రంలో కూలీల అడ్డాను పర్శిలించి సమస్యలు అడిగి తెలుసుకున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల అడ్డాలో కనీస సౌకర్యాలు మరుగు దొడ్లు ఏర్పాటు లేక పోవడంతో మహిళా కూలీలు త్రివమైన ఇబ్బంది పడుతున్నారు. ఇతర రాష్ట్రాల నుండి బ్రతుకు దెరువు కోసం పొట్ట చేత పట్టుకొని వలసలు వచ్చిన కూలీలు ఇతర జిల్లాల ,ప్రాంతాలు గ్రామాల నుండి అడ్డాల మీదికి వచ్చి పనులకు పోతున్నారు అడ్డాలల్లో కనీస సౌకర్యాలు బాత్ రూములు లేకపోవడం వలన మహిళా కూలీలు ఇబ్బంది పడుతున్నారు అనేక ప్రాంతాలల్లో అత్యాలు అత్యాచారాలు జరుగుతున్న పరిస్థితి వుంది . యాచారం మండల కేంద్రంలో వున్నా అడ్డా మీదికి వచ్చేవారు కూలీలు చతిష్ గడ్ 60 మంది వరకు కూలీలు వుంటారు లోకల్ వారు 10 మంది మొత్తం 7 మంది పనిచేస్తున్నారు ఇతర ప్రాంతాల నుండి వచ్చి పని చేస్తున్న కూలీలకు శ్రమ దోపిడీ లేకుండా సమన కూలీ ఇవ్వాలి కూలీలందరు లేబర్ కార్డులు కూడా తీసుకొవాలని ఈ సందర్బంగా అంజయ్య కోరారు.

# ఇంకుడు గుంతలతో నీటి భద్రత

– ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్లకు ప్రాధాన్యం



**మహేశ్వరం, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పనుల జాతర – 2025 కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) ప్రజలను కోరారు. “వర్షాకాలంలో పడే ప్రతి నీటిబొట్టు విలువైనది. నీటి సంరక్షణే భవిష్యత్ తరాలకు భరోసా” అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై అధికారులను చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.2199 కోట్లతో లక్షకు పైగా పనులు చేపట్టినట్లు తెలిపారు.‘పనుల జాతర ద్వారా ఉపాధి కల్పన, గ్రామీణాభివృద్ధి, జీవన ప్రమాణాల పెరుగుదల సాధ్యమవుతుంది. జలసంరక్షణ, వ్యవసాయాభివృద్ధి, రోడ్లు, కమ్యూనిటీ టాయిలెట్స్ వంటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి” అని కేఎల్ఆర్ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

# బీజేపీ నేతల ముందస్తు అరెస్టు

– సేవ్ హైదరాబాద్ ముట్టడికి అడ్డంకి




**దుండిగల్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సేవ్ హైదరాబాద్ – చలో సెక్రటేరియట్ పిలుపు నేపథ్యంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు గోనె మల్లారెడ్డి, కోశాధికారి కొమ్ము ప్రశాంత్ తదితరులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ‘ప్రశ్నించే గొంతును నొక్కివేయడం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమే” అని బీజేపీ నేతలు మండిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్లు, యూరియా కొరత, పెన్షన్ సమస్యలు వంటి అంశాలపై ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు.

# అలవెన్స్‌లపై పన్ను మినహాయింపు ఇవ్వాలి

– బీఎంఎస్ డిమాండ్



**గోదావరిఖని, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆర్జీ–III ఏఎల్పీ గనిలో జరిగిన సమావేశంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక్ సంఘ్ (బీఎంఎస్) నేతలు అలవెన్స్‌లపై పన్ను మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సంఘం అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పొన్నమనేని వేణుగోపాలరావు మాట్లాడుతూ, “గుర్తింపు సంఘాలు కార్మికులను మోసం చేశాయి. 200 గజాల స్థలం, 50 లక్షల రుణం వాగ్దానాలు నెరవేర్చలేదు” అని విమర్శించారు. కార్యక్రమంలో మాదాసి రవీందర్, అరుకాల ప్రసాద్, రౌతు రమేష్, పాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎఫ్‌బీఎల్ ఆపరేటర్ జాడి వెంకటేష్ను బీఎంఎస్ యూనియన్‌లోకి కండువా కప్పి ఆహ్వానించారు.

# బీసీలకు న్యాయం చేయడంలో కాంగ్రెస్ వైఫల్యం

–తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్



**కరీంనగర్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని నిలబెట్టలేకపోయిన కాంగ్రెస్ పార్టీ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతో రాజకీయ డ్రామాలు చేస్తోందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఇండియా కూటమి తరఫున జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును ప్రకటించిన కాంగ్రెస్, బీసీ వర్గానికి న్యాయం చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బీసీ అభ్యర్థిని ఉపరాష్ట్రపతిగా నిలబెట్టిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్థికంగా వెనుకబడిన ఓసీలకు అండగా నిలిచేది బీజేపీ మాత్రమేనని స్పష్టం చేశారు. తెలంగాణలో యూరియా కొరతను తీర్చేందుకు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# హుస్నాబాద్‌లో 'పనుల జాతర - 2025' ప్రారంభం





## అభివృద్ధికి శంకుస్థాపనలు

**హుస్నాబాద్, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో 'పనుల జాతర - 2025' కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వీర్లగడ్డ తండాలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. గ్రామ ప్రజలకు, అధికారులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హుస్నాబాద్ నియోజకవర్గంలో 46 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరుగుతున్నాయని, గ్రామీణ సమస్యల పరిష్కారానికి 'పనుల జాతర' కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వైద్య, వ్యవసాయ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణకు ?25 కోట్లు కేటాయించామని, కరీంనగర్, సిద్దిపేట జిల్లాలకు కూడా నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఎన్జీటీ కేసు పరిష్కారానికి 10 కోట్లు చెల్లించామని, భూసేకరణపై రెవెన్యూ వ్యవస్థ పనిచేస్తోందని వివరించారు. ఎరువుల సమస్యపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని విమర్శించిన మంత్రి, విత్తనాలు, విద్యుత్ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని, ఎరువులు మాత్రం కేంద్రం చేతిలో ఉన్నాయని స్పష్టం చేశారు. బీజేపీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని, తెలంగాణ రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడుతూ, కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా లక్ష మంది ఉద్యోగుల ద్వారా కుల గణన చేపట్టామని, శాసనసభలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టం చేసి గవర్నర్, రాష్ట్రపతికి పంపినట్లు తెలిపారు. కేంద్రం రిజర్వేషన్లకు మోకలడ్డుతోందని, ముస్లింల పేరుతో బీజేపీ అడ్డుకుంటోందని విమర్శించారు. జేపీసీ స్ఫూర్తితో కేంద్రంపై ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు.

# ధర్మారం పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతపై మంత్రి స్పందన



**ధర్మారం, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని స్థానిక ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల అధికారులు, నాయకులతో కలిసి సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మమేకమై పాఠశాల పరిస్థితులు, సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడిన మంత్రి, "అన్నం మెత్తగా లేదు" అనే వారి అభిప్రాయాన్ని గమనించి వెంటనే స్పందించారు. జిల్లా అధికారులతో మాట్లాడి సన్న బియ్యం సరఫరా చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే భోజన నాణ్యతపై ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదని, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపించాలని మంత్రి సూచించారు.పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం పట్ల ప్రభుత్వ కట్టుబాటు ఈ సందర్శన ద్వారా మరోసారి స్పష్టమైంది.

# అంగన్వాడీల్లో అన్ని సేవలు

## తల్లిదండ్రులు కేంద్రాలను సందర్శించండి



**దుర్షేడ్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషణపై అంగన్వాడీ కేంద్రాలు సమగ్ర సేవలు అందిస్తున్నాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. దుర్షేడ్ మండల పరిషత్ పాఠశాలలో జరిగిన శుక్రవారం సభలో ఆమె మాట్లాడుతూ, తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, అందుతున్న సేవలను పరిశీలించి తమ పిల్లల్ని చేర్పించాలని సూచించారు. అంగన్వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు బరువు, ఎత్తు, పోషకాహార స్థితి వంటి అంశాలపై ఆరోగ్య శాఖతో కలిసి నిరంతర పరిశీలన జరుగుతుందని తెలిపారు. లోపాలు గమనించిన వెంటనే తగిన వైద్యం అందించేందుకు ఆసుపత్రులకు రిఫర్ చేస్తారని వివరించారు. ప్రైవేట్ పాఠశాలల్లో లభించని సేవలు అంగన్వాడీల్లో ఉచితంగా అందుతున్నాయని పేర్కొన్నారు. అంతేకాక, ప్రభుత్వ ఆసుపత్రుల్లో బీపీ, షుగర్ మందులు సహా అన్ని వైద్య సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, మహిళలు "ఆరోగ్య మహిళ" పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి దుర్షేడు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులతో ముచ్చటించారు. భోజనం వడ్డించి, సిలబస్ ప్రకారం బోధన జరగాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రాథమిక పాఠశాల తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠం చదివించారు. తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి పిల్లల ప్రగతిని వివరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, వైద్యాధికారి వెంకటరమణ, సీడీపీఓ సబితా తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన శ్రీనివాస్‌కు ఆర్థిక సాయం

## వీల్ చైర్ అందించిన జయపాల్ రెడ్డి



**గంగాధర, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన పొన్నం శ్రీనివాస్ గౌడ్ రెండు సంవత్సరాల క్రితం తాడిచెట్టు మీద నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని పరామర్శించేందుకు కొత్త జయపాల్ రెడ్డి ఆగస్టు 21న ఆయన ఇంటికి వెళ్లి ?20,000 ఆర్థిక సాయం అందించారు. వీల్ చైర్ కొనిచ్చే హామీని ఇచ్చిన జయపాల్ రెడ్డి, ఈ రోజు మిత్రమండలి ద్వారా వీల్ చైర్‌ను శ్రీనివాస్‌కు అందించారు.

# దుర్షేడ్‌లో ఎరువుల కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ పమేలా సత్పతి



**దుర్షేడ్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దుర్షేడ్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలోని ఎరువుల విక్రయ కేంద్రం, గోదామును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు. రైతువారీగా అమ్మకాలు స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె, విస్తీర్ణం ఆధారంగా ఎరువుల పంపిణీ, ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి అని ఏఈఓలకు ఆదేశించారు. ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న నిల్వలను పరిశీలించి, రైతులకు అందించాలన్నారు. అనంతరం సంఘ భవనం ఆవరణలో మొక్కను నాటిన కలెక్టర్, పర్యావరణ పరిరక్షణపై సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సంఘం చైర్మన్ తోట తిరుపతి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఏడిఏ రణధీర్, ఏంఏవోలు సత్యం, పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

# అక్కన్నపేట మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## వన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి



**అక్కన్నపేట, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలంలోని కట్కూరు గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి మంత్రి పొన్నం ప్రభాకర్ భూమిపూజ చేశారు. వన మహోత్సవం సందర్భంగా గ్రామస్తులకు మొక్కలు అందజేసి, ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్‌లు పంపిణీ చేశారు. అనంతరం గొల్లకుంట గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. కేశ నాయక్ తండాలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి, రూ.12 లక్షలతో అంగన్వాడీ భవనానికి శంకుస్థాపనలు చేశారు. అక్కన్నపేట మండల కేంద్రంలో కూడా రూ.12 లక్షలతో అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన జరిగింది.అక్కన్నపేటలోని యూరియా ఎరువుల కౌంటర్‌ను పరిశీలించిన మంత్రి, రైతులతో మాట్లాడారు. ఎరువుల సమస్యలపై స్పందిస్తూ, "రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల సరఫరాకు అన్ని చర్యలు తీసుకుంటోంది. ఎరువులు కేంద్రం చేతిలో ఉన్నవి" అని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం

## మంత్రి గడ్డం వివేక్



**కోటపల్లి, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం దేవులవాడ గ్రామంలో సి.సి. రోడ్డు, సెంట్రల్ లైటింగ్, పంట పొలాల పరిశీలనతో పాటు అంగన్వాడీ కేంద్రానికి భూమిపూజ చేసిన రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తోందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఇందిరమ్మ ఇండ్లు, గ్రామీణ రోడ్లు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, ఉపాధి హామీ పనులు, ఉచిత విద్యుత్, రేషన్, ఆరోగ్య శ్రీ, రైతు భరోసా వంటి పథకాల అమలుతో ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం కార్యచరణలో ఉందన్నారు. 200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్, 2 కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సదుపాయాలు, ఆర్.ఓ. త్రాగునీటి ప్లాంట్లు, పోషకాహార మెనూ, నూతన ఉపాధ్యాయుల నియామకం వంటి చర్యలు విద్యా రంగాన్ని బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరగాలి

## ఏసిపి కే.పి.వి.రాజు



**కందుకూరు, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వినాయక చవితి పండుగను ఎలాంటి అల్లర్లు లేకుండా శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించాలని ఇబ్రహీంపట్నం డివిజన్ ఏసిపి కే.పి.వి. రాజు సూచించారు. మీరా?న్‌పేట్లో జరిగిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండపాల వివరాలు పోలీస్ వెబ్‌సైట్‌లో నమోదు చేసి, స్థానిక స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ భద్రత, సీసీ కెమెరాలు, వాలంటీర్ల నియామకం, తక్కువ శబ్దం వచ్చే స్పీకర్లు, అగ్ని ప్రమాద నివారణ చర్యలు వంటి అంశాలపై నిర్వాహకులకు సూచనలు చేశారు. మద్యం సేవించి అసభ్యకర నృత్యాలు, అన్యమతస్థులపై వ్యాఖ్యలు చేయరాదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐలు సైదులు, వంశీ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## మంత్రి పొన్నం ప్రభాకర్



**కోహెడ, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. అదే విధంగా ఆరేపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, రూ.12 లక్షల అంగన్వాడీ భవనానికి భూమిపూజ చేశారు. తీగలకుంట పల్లె నుండి శ్రీరాములపల్లి వరకు రూ.1.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. తీగల గుట్టపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ గడప కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్, ఇతర ప్రముఖ నేతలు, అధికారులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.

# ఘనంగా షోయబుల్లా ఖాన్ వర్ధంతి వేడుకలు

## అక్షర యోధుడికి నివాళులు



**కరీంనగర్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, అక్షర యోధుడు షోయబుల్లా ఖాన్ వర్ధంతి వేడుకలు బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, షోయబుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "షోయబుల్లా ఖాన్ ప్రజల హక్కుల కోసం కలం చేతబట్టి పోరాడిన త్యాగధనుడు. నిజాం పాలనను ప్రశ్నిస్తూ, రజాకర్ల దురాగతాలను ఎండగట్టిన అక్షర యోధుడు. ఆయన రచనలు ఆయుధాలుగా మారి ప్రజల్లో చైతన్యం నింపాయి" అని కొనియాడారు. తెలంగాణ చరిత్రలో ఆయన స్థానం అమోఘమని, నేటితరం ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు .కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సమీపరవేజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బషీరుద్దీన్, తాజుద్దీన్, సమీయుల్లా అహ్మద్, షహజాద్, ఫసి, ఫయాజ్, చిస్తి ఆఫ్ నాన్, సైద్ ఫహాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్టూరులో పనుల జాతరపై గ్రామ సభ



**ఉప్పునుంతల, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉప్పునుంతల మండలంలోని వెల్టూరు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్ అధ్యక్షతన పనుల జాతరపై గ్రామ సభ నిర్వహించారు. టెక్నికల్ అసిస్టెంట్ సింగోటం ముఖ్య అతిథిగా హాజరై, సీసీ రోడ్లు, పబ్లిక్ టాయిలెట్స్, పాఠశాల సదుపాయాలు తదితర అభివృద్ధి పనులపై గ్రామస్థుల అభిప్రాయాలు. కోళ్ల షెడ్లు, పశువుల షెడ్లకు ప్రభుత్వ సహాయం లభిస్తుందని అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మాజీ సర్పంచ్‌లు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పెద్దపులి నాగారంలో ఇంకుడు గుంతల ప్రారంభం





**మహేశ్వరం, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గంలోని పెద్దపులి నాగారం గ్రామంలో పనుల జాతర – 2025లో భాగంగా ఇంకుడు గుంతల పనులు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాజులపల్లి నరసింహ మాట్లాడుతూ, వర్షపు నీటిని సంరక్షించేందుకు గుంతలు కీలకమని, భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. కేఎల్ఆర్ మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్లు, మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. 2199 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పనుల జాతర గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

# ముగిసిన పోలీస్ అకాడమీ సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్




**దేవరకొండ,ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండ ఏ.ఎస్.పి. మౌనిక ఆదేశాలమేర గత 4 రోజుల నుండి నల్గొండ ఎస్.పి.శరత్ చంద్ర పవార్ సూచనల ప్రకారం దేవరకొండ లో మహిళా పోలిసులకు సెల్ఫ్ డిఫెన్సె ట్రైనింగ్ ప్రోగ్రాం ఆర్ .కే. సేవా ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కరాటే మాస్టర్ శ్రీను నిర్వహించారు .ఈ సందర్భంగా మల్లేపల్లి ఎస్.ఐ. రమేష్ పాల్గొని మొదటి రోజు నుండి చివరి రోజు వరకు ట్రైనింగ్ నిర్వహణ చూస్తున్న ఎస్.ఐ.మౌనిక ను ప్రశంసిస్తూ, ఆర్.కే.సేవా ఫౌండేషన్ అందించిన సేవలను కొనియాడారు .అధ్యక్షులు పున్న రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.కరాటే మాస్టర్ శ్రీను శిక్షణ పద్దతి ఎంతో సునాయసానంగా నేర్పుతూ తక్కువ సమయంలో మెలుకువలు చూపించారు. ఈ సెల్ఫ్ డిఫెన్సె వల్ల మహిళ పోలీసులు వారికి వృత్తిరీత్యా ఇది ఎంతో దోహదం చేస్తాయని. పది మందికి రక్షణకు సహకరిస్తుందని ఎస్.ఐ.రమేష్ తెలిపారు.అనంతరం ట్రైనింగ్ కు ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ఎండీ అన్వార్ మరియు ఫౌండేషన్ సభ్యులు ఎంతో సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ పొట్ట ,ముసిని అంజన్,ఆకాష్,రామకృష్ణ, మాకబుల్,గుండాల వెంకట్, టీ ప్రతాప్,జగన్, కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మకల్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు

## బీజేపీ వినతికి స్పందన



**కరీంనగర్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బొమ్మకల్ లారీ అసోసియేషన్ వద్ద, చల్మెడ హాస్పిటల్, గుంటూరుపల్లి స్టేజ్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, డివైడర్లలో గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించాలని గత వారం రోజుల క్రితం బీజేపీ 6వ డివిజన్ ఆధ్వర్యంలో కలెక్టర్, ట్రాఫిక్ ఏసీపీకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు స్పందించిన కలెక్టర్, డీఈ కిరణ్ ఆధ్వర్యంలో అధికారులు ఈరోజు ప్రదేశాన్ని పరిశీలించారు. రేపటినుంచి పనులు ప్రారంభించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని డీఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రైల్వే బోర్డు సభ్యులు పాశం తిరుపతి, ఆసిరి తిరుపతి, గాలిపల్లి నారాయణ, కాల్వ రామచంద్రం, పెద్ది లక్ష్మణ్, మేర్గగవేని శ్రీకాంత్, కాల్వ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నీటి కోసం బిందెలతో కుస్తీ

## వసతుల కొరతపై వాసుల ఆవేదన





**హుస్నాబాద్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో వసతుల కొరత తీవ్రంగా తలెత్తుతోంది. మూడు రోజులుగా తాగునీరు లేక కాలనీవాసులు బిందెలతో ఎదురు చూస్తూ, ఒక్క ట్యాంకర్ ద్వారా మూడు బిందెల నీరు సరిపోవడం లేదని వాపోతున్నారు. పిల్లలు స్కూలుకు వెళ్లలేక, వాష్‌రూమ్‌కి వెళ్లడం కూడా కష్టమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో బస్సు, ఆటో సౌకర్యాలు లేవు, రాత్రివేళల్లో లైట్లు లేక, పాములు, ఎలుగుబంట్లు తిరుగుతున్నాయని వాసులు భయాందోళన చెందుతున్నారు. పలుమార్లు అధికారులకు చెప్పినా స్పందన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. "మాకు కనీస వసతులు కల్పించాలి, మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించాలి" అని కాలనీవాసులు కోరుతున్నారు.

# తెలుగు గజల్ సాహిత్యంలో 'వసంతవల్లరి' చిరస్మరణీయ ఆవిష్కరణ



**హుస్నాబాద్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలుగు గజల్ సాహిత్యంలో కొత్త ఒరవడి సృష్టించిన హుస్నాబాద్‌కు చెందిన గజల్ కవయిత్రి వసంత ఇంజపురి రచించిన తొలి గజల్ సంపుటి "వసంతవల్లరి" ఆవిష్కరణ రవీంద్ర భారతి, హైదరాబాద్ వేదికగా ఘనంగా జరిగింది. అక్కన్నపేట మండలం జెడ్పిహెచ్ఎస్ కట్కూర్లో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ, తెలుగు సాహిత్యంపై మక్కువతో ఎన్నో రచనలు చేసి గజల్ కవయిత్రిగా గుర్తింపు పొందారు. సిద్ధిపేట జిల్లాలో తొలి గజల్ గ్రంథంగా "వసంతవల్లరి" నిలవడం విశేషం. ఆర్.వి.ఎస్.ఎస్. శ్రీనివాస్ నిర్వహిస్తున్న గజల్ల సాహితీ వైద్యం వేదికపై ఒకేసారి ఆరు గజల్ పుస్తకాల ఆవిష్కరణ జరగడం ద్వారా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్లో స్థానం లభించింది. వసంత ఇంజపురికి ప్రశంసా పత్రము, జ్ఞాపికను ప్రముఖ కవులు అందజేశారు. డాక్టర్ జంధ్యాల ఉమాదేవి "వసంతవల్లరి"పై సమీక్ష అందించి అభినందించారు. ఆవిష్కరణ సందర్భంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్, అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, స్థానిక కవులు, ఉపాధ్యాయ బృందం వసంత ఇంజపురిని అభినందించారు. "వసంతవల్లరి" తెలుగు గజల్ సాహిత్యంలో ఒక మైలురాయిగా నిలిచింది.

# ఆరోగ్యమే మహాసంపద

## – ఉచిత వైద్య శిబిరంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
"ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదు" అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే హెచ్ -143 ప్రెస్ క్లబ్- మెడికవర్ సంయుక్త ఆధ్వర్యంలో మహా లింగేశ్వర గార్డెన్‌లో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బిపి, షుగర్, ఈసీజీ, టూ డీకో వంటి పరీక్షలు నిర్వహించిన ఈ శిబిరం పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉందని ఆయన అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆరోగ్య భద్రతపై చిత్తశుద్ధిని చాటిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, మెడికవర్ వైద్యులు, అయాచితుల జితేందర్ రావు, మహమ్మద్ అలీ, కమలాకర్, విష్ణు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## – ఎమ్మెల్యే విజయరమణ



**పెద్దపల్లి, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
"ప్రజా సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం" అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా బ్రాహ్మణపల్లి, రాగినేడు గ్రామాల్లో 125 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు వేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో రైతులకు ?21 వేల కోట్ల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, రైతు భరోసా వంటి పథకాలతో రైతులను రాజులుగా మార్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉచిత విద్యుత్, వంటగ్యాస్, మహిళా సంఘాలకు రుణాలు, భీమా, రేషన్ కార్డులు, పింఛన్లు వంటి పథకాల అమలుతో ప్రజల సంక్షేమం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం, శాలువాలతో సత్కారం జరిగింది.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కేంద్ర సహాయ మంత్రికి ఘన స్వాగతం



**శంషాబాద్, ఆగస్టు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మరియు పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్.పి. సింగ్ బఘేల్ గారికి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని స్మార్ట్ గ్రీన్ ఆక్వాకల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ఏర్పాటు చేసిన "రెయిన్‌బో ట్రౌట్" చేపల పెంపకం ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా చేపల ఉత్పత్తి, మార్కెట్ అవకాశాలపై మంత్రికి సంస్థ ప్రతినిధులు వివరించారు. ఆక్వాకల్చర్ రంగంలో తెలంగాణ ముందడుగు వేస్తోందని, కేంద్రం నుంచి మరింత సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి పేర్కొన్నారు.

## పింగళి రాజిరెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం



**వర్ధన్నపేట, ఆగస్టు 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అనారోగ్యంతో మృతి చెందిన పింగళి రాజిరెడ్డి పార్థివ దేహానికి కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం నివాళులర్పించారు. వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన పింగళి రాజిరెడ్డి అనారోగ్యం తో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం మృతుడి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం మాట్లాడుతూ రాజిరెడ్డి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో పింగళి రమేష్ రెడ్డి, లెక్కల వాసుదేవ రెడ్డి, కరిమిళ్ల సంపత్ రావు, జన్నపురెడ్డి దేవేందర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, మేరుగు ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## సూచీల వరుస ర్యాలీకి బ్రేక్



**ముంబై,**
దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. వరుసగా ఆరు రోజులుగా లాభాల్లో దూసుకుపోయిన సూచీలు ఒక్క శాతం వరకు నష్టపోయాయి. వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వు చైర్మన్ జెరోమ్ పోవెల్ జాక్సన్ సమావేశంపై మదుపరులు దృష్టి సారించడంతోపాటు అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతుండటం కూడా సూచీల పతనానికి ప్రధాన కారణాలు.వారంతం ట్రేడింగ్‌లో బ్లూచిప్ సంస్థలైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు భారీగా పతనం చెందడం మార్కెట్ల పతనానికి ఆజ్యంపోసింది. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 693.86 పాయింట్లు నష్టపోయి 81,306.85 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ సైతం 213.65 పాయింట్లు నష్టపోయి 25 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి 24,870.10 వద్ద స్థిరపడింది.

## తగ్గినట్లే తగ్గి మళ్లీ షాకిస్తున్న బంగారం ధరలు.. హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..

**హైదరాబాద్,**
బంగారం ధరలు గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పడుతున్నాయి. తగ్గింపు సమయంలో స్వల్పంగా తగ్గుతూ పెరిగే సమయంలో అంతకు రెట్టింపుగా పెరుగుతోంది. మన భారతీయ సాంప్రదాయంలో మహిళలు బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంది. తాజాగా ఆగస్ట్ 22వ తేదీన మళ్లీ దూసుకుపోయింది. గురువారంతో పోలిస్తే శుక్రవారం మాత్రం తులం బంగారంపై ఏకంగా 640 వరకు ఎగబాకింది. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,760 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,310 ఉంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.75,530 ఉంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.



ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,910 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,460 ఉంది.
ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,760 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,310 ఉంది.
హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,760 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,310 ఉంది.
బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,760 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,310 ఉంది.
చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,760 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,310 ఉంది.
కేరళలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,760 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,310 ఉంది.
ఇక వెండి ధర రూ.1,16,100 ఉంది. ఇక హైదరాబాద్, చెన్నై, కేరళ రాష్ట్రాల్లో మాత్రం రూ.1,26,100 ఉంది.

## హైదరాబాద్‌లో ప్రీమియం ఎనర్జీ ప్లాంట్ ప్రారంభం

### రూ.642 కోట్లతో సోలార్ సెల్ లైన్ ఏర్పాటు చేసిన సంస్థ




**హైదరాబాద్,**
రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థ ప్రీమియర్ ఎనర్జీ..హైదరాబాద్‌లో రూ.642 కోట్ల పెట్టుబడితో నెలకొల్పిన 1.2 గిగావాట్ల సోలార్ సెల్ లైన్‌లో ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ సోలార్ సెల్ లైన్‌లో ఎన్ టైప్ జీ12ఆర్(టెక్నాలజీ) ఉపయోగించి అధిక సామర్థ్యం కలిగిన పెద్ద ఫార్మాట్ 620 డబ్ల్యూ డీసీఆర్ టాప్‌కాన్ సోలార్ మాడ్యూల్స్‌ను ఉత్పత్తి చేయనున్నట్టు ప్రకటించింది.గతంలో వినియోగించిన మోనో పెర్క్ కంటే టాప్‌కాన్ మాడ్యూల్స్ అత్యంత బలమైనవని కంపెనీ వర్గాలు వెల్లడించారు. అధిక సామర్థ్యం కలిగిన మాడ్యూల్స్‌ను తయారు చేసే సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, దీంతో వీటికి డిమాండ్ కూడా అధికంగా ఉంటుందని ప్రీమియర్ ఎనర్జీస్ ఎండీ, సీఈవో చిరంజీవ్ సాలుజా తెలిపారు. భవిష్యత్తు అంతా ఇదే టెక్నాలజీ వినియోగించనున్నట్టు, 620 డబ్ల్యూ డీసీఆర్ మాడ్యుల్ మార్కెట్లోకి రానున్నాయన్నారు. దేశీయ రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ప్రీమియర్ ఎనర్జీ ప్రస్తుతం 7.1 గిగావాట్ల తయారీ సామర్థ్యం కలిగివున్నది. వీటిలో 2 గిగావాట్ల సోలార్ సెల్స్, 5.1 గిగావాట్ల సోలార్ మాడ్యుల్స్ ఉన్నాయి. భవిష్యత్తులో ఈ సామర్థ్యాన్ని 12.4 గిగావాట్లకు పెంచుకోనున్నట్లు ప్రకటించింది.

## సూపర్ ఫిట్‌గా కోహ్లీ, రోహిత్.. వరల్డ్ కప్‌లో ఆడడం ఖాయం..!

టీమిండియా స్టార్ ద్వయంగా పేరొందిన విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ మళ్లీ బ్లూ జెర్సీతో మైదానంలోకి దిగితే చూడాలనుకుంటున్నారు అభిమానులు. టీ20, టెస్టులు.. ఈ రెండు ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీ వన్డేల్లో చెలరేగేందుకు సిద్ధమవుతున్నారు. అయినా సరే ఈ ఇద్దరికీ వచ్చే వన్డే వరల్డ్ కప్‌లో చోటు దక్కడంపై సందేహాలు వెలిబుచ్చుతున్నారు కొందరు. కుర్రాళ్లు దూసుకొస్తున్న నేపథ్యంలో మెగా టోర్నీలో 'రోకో'కు ఛాన్స్ కష్టమే అని మాజీలు సైతం అభిప్రాయ పడుతున్నారు.కానీ.. అనుభవజ్ఞులైన కోహ్లీ, హిట్‌మ్యాన్ వరల్డ్ కప్‌లో ఆడితే టీమిండియాకు తిరుగుండదని అంటున్నాడు రాస్ టేలర్ ). 'కోహ్లీ, రోహిత్‌లను చూడండి.. ఇప్పటికీ చాలా ఫిట్‌గా ఉన్నారు. వయసు పైబడుతున్నా తమ బ్యాట్ పవర్ చూపిస్తూ పరుగులు సాధిస్తూనే ఉన్నారు. ఇప్పటికే ఎన్నో రికార్డుల బద్ధలు కొట్టిన ఈ ఇద్దరు ఇంకా ఏం కోరుకుంటున్నారో వాళ్లకు మాత్రమే తెలుసు. ఇద్దరూ తండ్రులయ్యారు. క్రికెట్ కోసం కుటుంబం, పిల్లలకు చాలారోజులు దూరంగా



ఉంటున్నారు. ఆటపట్ల వాళ్లకున్న చిత్తశుద్ధి ప్రపంచానికి తెలుసు. భారత క్రికెట్‌కు కూడా విరాట్, రోహిత్ చాల సేవ చేశారు. అందుకే ఈ దిగ్గజ ఆటగాళ్లు 2027 వన్డే వరల్డ్ కప్ స్క్వాడ్‌లో ఉండాలని కోరుకుంటున్నా' అని న్యూజిలాండ్ వెటరన్ వెల్లడించాడు.

**ఏడాది వరకూ ఫిట్‌గా ఉంటారా?**

నిరుడు పొట్టి వరల్డ్ కప్, ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో కీలకమైన రోహిత్, కోహ్లీలు సంయుక్తంగా వన్డే వరల్డ్ కప్ మాత్రం గెలవలేదు. 2011లో వన్డే వరల్డ్ కప్ గెలుపొందిన జట్టులో కోహ్లీ సభ్యుడు కాగా.. రోహిత్ మాత్రం మిస్ అయ్యాడు. రెండేళ్ల క్రితం అతడి సారథ్యంలో భారత్ ఫైనల్ చేరినా ట్రోఫీని అందుకోలేకపోయింది. ఆస్ట్రేలియా బౌలర్ల విజృంభణతో ఆదిలో తడబడిన రోహిత్ సేన భారీ స్కోర్ చేసినా.. ట్రావిస్ హెడ్ మెరుపు సెంచరీతో ఆసీస్ ఆరోసారి విశ్వ విజేతగా నిలిచింది. సో.. 2027లో వన్డే ప్రపంచ కప్‌తో కెరీర్ ముగించే ఆలోచనతో ఉన్నారిద్దరూ. కానీ.. మరో ఏడాది వరకూ ఫిట్‌గా ఉంటారా? సెలెక్టర్లు వీళ్లకు చాన్స్ ఇస్తారా? అనేది తెలియాల్సి ఉంది.

## జట్టులో చోటు లేదు.. బెంచ్ మీద ఉండలేకనే వీడ్కోలు పలికాను..!

భారత మాజీ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ వీడ్కోలు పలికి నెలలు కావొస్తోంది. కీలకమైన ఆస్ట్రేలియా సిరీస్ మధ్యలో అతడు ఉన్నపళంగా రిటైర్మెంట్ వార్తతో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. టీమిండియా స్పిన్ యూనిట్‌కు పెద్దన్నలా వ్యవహరించే అశ్విన్.. అంత తొందరగా నిర్ణయం తీసుకోవడానికి దారితీసిన పరిస్థితులు అంతుచిక్కలేదు. ప్రస్తుతం ఫ్రాంచైజీ క్రికెట్ మాత్రమే ఆడుతున్న యశ్ తాజాగా తన వీడ్కోలుపై మౌనం వీడాడు.కొన్ని కారణాల వల్లనే తాను అర్ధాంతరంగా ఆస్ట్రేలియా పర్యటన మధ్యలోనే తన అంతర్జాతీయ కెరీర్‌ను ముగించాల్సి వచ్చిందని యశ్ తెలిపాడు. యూట్యూబ్ సిరీస్ కుట్టి స్టోరీస్‌లో వీడ్కోలు పలకడానికి కారణం ఏంటీ? అని రాహుల్ ద్రవిడ్ అడిగిన ప్రశ్నకు ఈ వెటరన్ క్రికెటర్ ఆసక్తికర సమాధానం చెప్పాడు.నిరుడు 2024 డిసెంబర్‌లో హఠాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించాడు అశ్విన్. సిరీస్ మధ్యలోనే దిగ్గజ స్పిన్నర్ అలా వైదొలగడం పలు సందేహాలకు తావిచ్చింది. కొన్ని నెలలుగా మౌనంగా



ఉన్న అతడు ఎట్టకేలకు ఓపెన్ అయ్యాడు. 'బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ మూడో టెస్టు ముగిసిన తర్వాత వీడ్కోలు బాంబ్ పేల్చాడు. సమయం రాగానే వీడ్కోలు పలకాలని అనుకున్నా. నేను జీవితంలో ఏ దశలో ఉన్నాను? అని ఆలోచించాను. నాకు వయసైపోతుందని గ్రహించాను. స్క్వాడ్‌తో పాటు విదేశీ పర్యటనలకు వెళ్లడం వరకూ బాగానే ఉంటుంది. కానీ, పదకొండు మందిలో లేకుండా ఎక్కువ రోజులు బెంచ్‌మీద కూర్చోవడం ఎంతో బాధిస్తుంది. నాకూ అదే పరిస్థితి ఎదురైంది. సో.. ఇక నా కెరీర్ ముగించేందుకు సమయం వచ్చిందని అర్థమైంది. అందుకే.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆస్ట్రేలియా సిరీస్ మధ్యలోనే ప్రకటన చేశాను' అని అశ్విన్ పేర్కొన్నాడు.అంతేకాదు కుటుంబంతో గడపాలనే ఆలోచన కూడా వీడ్కోలు నిర్ణయానికి ఒక కారణమని ఈ స్పిన్ దిగ్గజం అన్నాడు. 'దేశానికి ఆడకూడదనే ఆలోచన ఎప్పుడూ నాకు రాలేదు. కానీ, అదే సమయంలో కుటుంబానికి సమయం కేటాయించడం, పిల్లలతో గడపడం చాలా ముఖ్యమని భావించాను. నా ఇద్దరు కూతుళ్లు పెద్దవాళ్లు అవుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఇంకా కెరీర్‌ను పొడిగించడం కంటే వీడ్కోలు చెప్పడమే మంచిదని అనిపించింది. మరో విషయం నాకు 34-35 ఏళ్ల వచ్చాక రిటైరవ్వాలని కెరీర్ ఆరంభంలోనే అనుకున్నా. కానీ, కాస్త ఆలస్యం అయింది. దేశానికి ప్రాతినిధ్యం వహించడం నిజంగా నాకు దక్కిన గొప్ప గౌరవం' అని అశ్విన్ వెల్లడించాడు. 106 టెస్టులు ఆడిన ఈ తమిళ తంబీ 537 వికెట్లు తీశాడు. ఎనిమిదిసార్లు పది వికెట్లు, 37సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడీ స్పిన్ లెజెండ్.

# స్పోర్ట్స్

## సెప్టెంబర్ 30వ తేదీన ఇండియా ఫస్ట్ మ్యాచ్..

### మహిళల వన్డే వరల్డ్‌కప్ కొత్త షెడ్యూల్ రిలీజ్



**ముంబై:**
మహిళల వన్డే వరల్డ్‌కప్ కు చెందిన కొత్త షెడ్యూల్‌ను ఇవాళ అంతర్జాతీయ క్రికెట్ మండలి రిలీజ్ చేసింది. బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియం అందుబాటులో లేని కారణంగా.. అక్కడ జరిగే మ్యాచ్‌లను నవీ ముంబై స్టేడియానికి మార్చేశారు. దీంతో జరిగిన షెడ్యూల్ మార్పును ఇవాళ ప్రకటించారు. సెప్టెంబర్‌లో ప్రారంభం అయ్యే వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను ఇండియా, శ్రీలంక సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. నవీ ముంబైలో ఉన్న డీవై పాటిల్ స్టేడియంలో మొత్తం అయిదు మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంట్లో మూడు లీగ్ మ్యాచ్‌లు, ఓ సెమీ ఫైనల్ , ఆ తర్వాత నవంబర్ 2వ తేదీన ఫైనల్ మ్యాచ్ కూడా జరగనున్నది.సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 2వ తేదీ వరకు జరిగే టోర్నీ తేదీల్లో మార్పు లేదు. కానీ వేదికలు, మ్యాచ్‌ల తేదీలను మాత్రం మార్చేశారు. గౌహతిలోని ఏసీఏ స్టేడియం, ఇండోర్‌లోని హొల్కర్ స్టేడియం, విశాఖపట్టణంలోని వీడీసీఏ స్టేడియం, కొలంబలోని ప్రేమదాస స్టేడియంలో మహిళల వరల్డ్‌కప్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. మహిళల క్రికెట్‌కు నవీ ముంబై వేదిక ఆదర్శవంతంగా ఉంటుందని ఐసీసీ చైర్మెన్ జేషా తెలిపారు.వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను నవంబర్ రెండో తేదీన కొలంబో లేదా నవీ ముంబైలో నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. తొలి సెమీస్‌ను గౌహతి లేదా కొలంబో, రెండో సెమీస్‌ను నవీ ముంబైలో నిర్వహించనున్నారు. ఫస్ట్ సెమీస్ అక్టోబర్ 29, రెండో సెమీస్‌ను అక్టోబర్ 30న నిర్వహించనున్నారు.